విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 6 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

రైళ్లు నిలుపుదలకు రైల్వే శాఖ అనుమతి

- కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: కడప జిల్లా ప్రజలకు రైలు నిలుపుదలకు సంబంధించి ఒక సమస్య పరిష్కార మైందని కడపజిల్లా పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి శుక్రవారం తెలిపారు. 16381/82 - పూణె - కన్యాకుమారి - పూణె రైలు కొండాపురం రైల్వేస్టేషన్‌లో ఆగడానికి అలాగే 17622 - తిరుపతి - ఔరంగబాదు రైలు ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్‌లో ఆగడానికి కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి కేంద్రరైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ , దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ లను కలిసి పలు స్టేషన్లలో ట్రైన్ కి అగడానికి అనుమతి మంజూరు చేయాలని లేఖ అందజేయడం జరిగింది. లేఖని పరిశీ లించి రైల్వేశాఖ అనుమతి మంజూరు చేశారని ఎంపీ అవినాష్ రెడ్డి వెల్లడిం చారు. స్థానిక ప్రజలకు, కార్మికులకు, విద్యార్థులకు ప్రయాణ సౌలభ్యం సులభతరం కావడం హర్షనీయమ న్నారు. ముఖ్యంగా పూణే-కన్యాకుమారి-పూణే ట్రైన్ వల్ల శబరిమల వెళ్లే భక్తులకు మంచి సౌకర్యకరంగా ఉంటుంది అలాగే తిరుపతి-ఔరంగబాదు రైలు వల్ల షిర్డీ వెళ్లే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీ అవినాష్ రెడ్డి తెలిపారు. అలాగే రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, సెంట్రల్ రైల్వే రైల్వే బోర్డు చైర్మన్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యా వ్యవస్థలో..

సమున్నత మార్పులు తీసుకొచ్చాం

- ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- 56మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానం

2లో

విశాలాంధ్ర-రాయచోటి: ఉపాధ్యాయులు సమున్నత లక్ష్యంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రవాణా, క్రీడా యువజన శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని అజయ్ రెసిడెన్సీ హాలులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ప్యాల అగ్రి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర నాయుడు, అటవీ శాఖ డైరెక్టర్ రెడ్డయ్య అతిధులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి విద్యా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటయ్యాక విద్యా రంగంలో పెను మార్పులు తీసుకువచ్చామన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు

- 2026 జనవరిలో నిర్వహణకు తాత్కాలిక షెడ్యూల్
- కసరత్తు ప్రారంభించిన యంత్రాంగం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే తాత్కాలిక షెడ్యూల్ విడుదల చేయడంతో.. పల్లెల్లో రాజకీయ సందడి మొదలైంది. 2021 ఫిబ్రవరిలో గ్రామపంచాయతీలు, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహించారు. 2026 ఏప్రిల్ 2 తో పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. మూడు నెలలు ముందుగానే 2026 జనవరిలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేయాలని ఈసీ నిర్ణయించింది రిజర్వేషన్లు ఖరారు అయ్యాకే.. ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేశాకే.. ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది. గడువు ముగింపునకు ముందే సాధారణ ఎన్నికల నిర్వహణకు వీలుగా కార్యకలాపాలు పూర్తి చేయాలని ఈసీ సర్కారును అప్రమత్తం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల

..మిగతా 2లో

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
- ఉపాధ్యాయులు మూడు కోణాల విధానంలో బోధించాలి
- ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు
- 60మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కొనియాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మూడు కోణాల విధానంలో (అండర్ స్టాండింగ్, ఇంటరాక్షన్, ప్రాక్టికల్ నాలెడ్జ్) పాఠ్యాంశాలను బోధించాలనీ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సభా భవన్ హాల్లో మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్

చెరుకూరి, ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, రామచంద్రా రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విశ్వగురువులందరికీ ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు.

2లో

వృద్ధ దంపతుల ఆత్మహత్య

విశాలాంధ్ర-చెన్నూరు: ఏ కష్టం వచ్చిందో ఏమో, ముగ్గురు కొడుకులు ఉన్న ఏం జరిగిందో ఏమో ఆ వృద్ధ దంపతులు దూకి ఆత్మహత్య చేసుకున్నారు. స్థానిక పడమటి వీధికి చెందిన

ఆవుల వెంకటసుబ్బయ్య (84) ఆవుల నాంచారమ్మ (76) లు పెన్నా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు వృద్ధ దంపతులు ఈనెల 3 వ తేదీ నుండి కనిపించడం లేదని వారి కుమారుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు.

..మిగతా 2లో

విద్యా వ్యవస్థలో సమున్నత మార్పులు తీసుకొచ్చాం

మొదటి పేజీ తరువాయి

ఇందులో భాగంగానే మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసినట్లు తెలిపారు. గత డీఎస్సీలతో పోలిస్తే ఈ విడత డీఎస్సీ ప్రత్యేకత సంతరించుకుందని వివరించారు. స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3శాతానికి పెంచినట్లు, ఈ క్రమంలో 421పోస్టులను స్పోర్ట్స్ కోటా కింద భర్తీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు విద్యార్థుల్లో వున్న ప్రతిభను గుర్తించి వాటిని ఏ విధంగా సమాజానికి ఉపయోగపడుతుందో గుర్తించి ముందుకు నడపేవారే గురువులు అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గురువుల స్థానం గొప్ప దన్నారు. దేశం అభివృద్ధి చెందాలన్నా, ప్రగతి ప్రధాన నిలవాలన్న ఉత్తమ పౌరులను తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. అనంతరం అతిథులు 56మంది ఉపాధ్యాయులను పేరుపేరునా ఆత్మీయంగా పలకరిస్తూ ఘనంగా సన్మానం చేశారు. అంతకుముందు సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, గవర్నమెంట్ హై స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఈఓ కె.సుబ్రహ్మణ్యం, డిప్యూటీ డిఈఓలు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు

మొదటి పేజీ తరువాయి

కమిషనర్ నీలం సాహ్ని పంచాయతీ రాజ్.. పురపాలక శాఖల కమిషనర్లకు లేఖ రాశారు. వార్డుల పునర్విభజన, ఓటర్ల జాబితా తయారీ, పంచాయితీల వర్గీకరణ, రిజర్వేషన్ కసరత్తు తదితరాలకు తాత్కాలిక షెడ్యూల్ ప్రామాణికంగా తీసుకున్నారు. ఎన్నికల సంఘం ఆదేశానుసారం సంబంధిత అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. వచ్చే ఏడాది మార్చిలో నగరపాలక (కార్పొరేటర్లు) పురపాలిక(మున్సిపాలిటీలు) కౌన్సిలర్ల పదవీకాలం ముగుస్తుంది. మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం చట్టం (మున్సిపల్ కార్పొరేషన్ చట్టం-1955 ప్రకారం సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు సభ్యుల పదవీకాలం పూర్తయ్యే మూడు నెలల్లోపు నిర్వహించాల్సి ఉంటుంది) లో ఉంది. ఈ కారణంగానే జనవరిలోనే ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఈసి భావించి ఆమేరకు తాత్కాలిక షెడ్యూల్ విడుదల చేసింది.

వృద్ధ దంపతుల ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి

పోలీసులు వృద్ధ దంపతుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఈరోజు ఉదయం సిద్దవటం మండలం మాచుపల్లి వద్ద పెన్నా నదిలో వృద్ధ దంపతుల మృతదేహాలు లభ్యమైనట్లు తెలియడంతో ఏఎస్ఐ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాలను వెలికి తీశారు. సంఘటనా స్థలం సిద్ధవటం పరిధిలోకి రావడంతో మృతదేహాలను సిద్ధవటం పోలీసులకు అప్పగించడం జరిగింది. వృద్ధ దంపతులకు ఇటీవల అనారోగ్య కారణాలు, చిన్నపాటి కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి కలిగి తమ బిడ్డలకు భారం కాకూడదు అన్న ఉద్దేశంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. మరణంలోనూ వీడని బంధం అంటూ పలువురు చర్చించుకోవడం జరిగింది.

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

మొదటి పేజీ తరువాయి

నా జీవితాన్ని తీర్చిదిద్దటంలో ముఖ్యపాత్ర పోషించిన శ్రీరామానుజాచార్యులు, పట్టాభి, హనుమంత గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశం యొక్క భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషిస్తారన్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ 15సం క్రితం 2సం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసిన రోజులు మరిచిపోలేనన్నారు. పిల్లల భవిష్యత్ ను తల్లిదండ్రులు టీచర్స్‌లో పెడుతున్నారన్నారు. కాబట్టి పిల్లల జీవితాలను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలన్నారు. గురువులు నేర్పించిన విద్య, విలువలు ఎంతో గొప్పవన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించి ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా ఉపాధ్యాయులు తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఎమ్మెల్సీలు మాట్లాడుతూ... తల్లిదండ్రులు జన్మనిచ్చిన తర్వాత పిల్లల క్రమశిక్షణ, ఎదుగుదల అభివృద్ధి వంటి బాధ్యతలు గురువులు తీసుకుంటారన్నారు. ఆదిమకాలం నుంచి గురువు పాత్ర గొప్పది అన్నారు. ప్రతి రంగంలో అజ్ఞానాన్ని ప్రారదోలి విజ్ఞానాన్ని అందించడంలో గురువుల పాత్ర ముఖ్య మైనదన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. వారికి దుశ్శాలువ, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, డాక్టర్ సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముద్ర అకాడమీ బృందం చే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శామ్యూల్, జిల్లా విద్యాశాఖాధికారి శంషుద్దీన్, సర్వ శిక్ష అభియాన్ నిత్యానంద రాజు, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి హజరతయ్య, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేలంపాట నిర్వహించకుండా మున్సిపాల్టీకి నష్టం: బంగారు రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దసరా ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏడాది జరిగే ఎగ్జిబిషన్ వేలంపాట నిర్వహించకుండా మున్సిపల్ కమీషనర్ మున్సిపాల్టీకి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారని మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారురెడ్డి అన్నారు. చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్మెన్లు బంగారు రెడ్డి, సీ.ఎస్ ఖాజా, కౌన్సిలర్లు వంశీధర్ రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, ముని వంశీధర్‌రెడ్డిలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బంగారు రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు నెల 30వ తేది కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని చైర్మెన్ ఆదేశాలు బేఖాతారు చేశారన్నారు. ఎగ్జిబిషన్ వేలం పాటని 2నెలల ముందుగా నిర్వహించాలని అన్నారు. వేలం పాట నిర్వహించకపోవడంతో మున్సిపాలిటీకి దాదాపు 2కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతుందన్నారు. కౌన్సిల్ సమావేశాలలో ఆగస్టు నెల నిర్వహించలేక పోవడాన్ని కమీషనర్ కారణం అన్నారు. కమీషనర్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. మున్సిపాల్టీకి నష్టం తీసుకొచ్చే కమీషనర్ అవసరం లేదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం అన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి పలువురు అభినందనలు

విశాలాంధ్ర-కొండాపురం: 2025 విద్యా సంవత్సరానికు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలం వ్యాప్తంగా ఇద్దరిని ఎంపిక చేశారు. వీరిలో గండ్లూరు గ్రామానికి చెందిన పి.నాగ కృష్ణారెడ్డి బెడుదూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు. గురు పూజోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి, అవార్డును అందజేశారు. ఆయన కేవలం పాఠశాలలో బోధనతో సరిపెట్టకుండా, విద్యలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వారి అభ్యున్నతికి తోడ్పాటు అందజేశారు. పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు మెళుకువలు నేర్పుతూ పలు సూచనలు, సలహాలు అందజేస్తూ, కొందరు పేద విద్యార్థులకు ఆర్థికంగా కూడా సహాయం చేయడంతో వారికి భరోసా కల్పించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలిచాడు. ఆయనకు అవార్డు దక్కడం పట్ల సహచర సిబ్బంది, మిత్రులు, అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా కొండాపురంకకు చెందిన పి.మహాలక్ష్మి తాళ్ల ప్రొద్దుటూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు హిందీ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు. అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి, రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

సమాజంలో శాంతి, కరుణ కలిగి ఉండాలి

- 25వ వార్డు ఇన్‌చార్జ్ షేక్ ఖాదర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈద్ ఏ మిలాద్ ఉన్ నబీ విశిష్ట పర్వదినాన్ని పురస్కరించుకొని సమాజంలో శాంతి, కరుణ కలిగి ఉండాలని ఆశయంతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు 25వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ షేక్ ఖాదర్ పేర్కొన్నారు. శుక్రవారం ఈద్ ఏ మిలాద్ ఉన్ నబీ పండుగ పర్వదిన సందర్భంగా 25వ వార్డులోని దర్గా వద్ద నుండి ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ ఖాదర్ మాట్లాడుతూ ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈద్ ఏ మిలాద్ ఉన్ నబీ ఇస్లాం మత స్థాపకుడైన మహమ్మద్ ప్రవక్త జన్మదినంగా జరుపుకుంటాం అన్నారు. ఈ పర్వదినం మన సమాజంలో శాంతి మరియు శ్రేయస్సు తీసుకురావాలని కరుణ సేవ కలిగి ఉండాల్నదే ఈ పర్వదినం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా 25వ వార్డులోని దర్గా నుండి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ ర్యాలీలో వార్డులోని ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటి విద్యార్థులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో బెంగుళూరుకు చెందిన ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ కోరిజో ఎడ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్ ఉద్యోగాలకు బీటెక్ అన్ని బ్రాంచ్‌లు మరియు ఎంబీఏ ఫైనలియర్ విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో సీఎస్ఈ నందు 12మంది, ఈఈఈలో 7మంది, ఈసీఈలో 6మంది, సివిల్ నందు ఒకరు మరియు ఎంబీఏ నందు 7మంది మొత్తం 33మంది ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి శిక్షణ అనంతరం ఏడాదికి 3 నుండి 4లక్షల వేతనం ఇవ్వబడుతుందని టి.పి.ఓ సునీల్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ. వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓడీలు ఎంపిక అయిన విద్యార్థులను అభినందించారు.

కొండారెడ్డిని కలిసిన పట్నం లక్ష్మణ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కృషితో ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్‌గా నూతనంగా ఎన్నికైన పట్నం లక్ష్మణ్ తన ఎన్నికకు సహకరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డిని ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని వారిని అన్ని విధాల న్యాయం చేస్తామని నంద్యాల కొండారెడ్డి తెలిపారు.

ట్రాఫిక్‌పై పోలీసుల దృష్టి.. వీధులలో కలియతిరిగిన సీఐ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథరెడ్డి పట్టణంలో అపరిష్కృతముగా ఉన్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో భారీ వాహనాల కారణంగా తరచూ ట్రాఫిక్ సమస్య నెలకొంటున్న విషయం అందరికీ తెలిసిందే. సిఐ గా బాధ్యతలు తీసుకున్న విశ్వనాథరెడ్డి సిబ్బంది ద్వారా స్థానిక విషయాలు తెలుసుకొని ఎస్ఐ నాగ మురళితో కలిసి పలు ప్రాంతాలుసందర్శించారు. అక్కడి పరిస్థితులను అర్థం చేసుకొని ప్రయత్నం చేశారు. నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా చర్యలకు ఉపక్రమిస్తున్నారు. పోలీసు శాఖ ట్రాఫిక్ సమస్యపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తాటిపర్తి గంగాధరం ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలుజరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధరం మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు దేశమంతా కూడా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నారని ఈయన భారత దేశ మొదటి ఉపరాష్ట్రపతి గాను తర్వాత రెండవ రాష్ట్రపతి గాను పనిచేశారు ఇలా ఉపాధ్యాయ వృత్తి నుంచి దేశ అత్యున్నత స్థానం పొందినటువంటి ఈయన ఉపాధ్యాయ వృత్తికే తలమానికంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. తర్వాత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు తర్వాత పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి గణనీయంగా కృషి చేస్తున్నటువంటి ఉపాధ్యాయులందరినీ పూలమాలతో సత్కరించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షరీఫ్ లక్ష్మీదేవి రామమూర్తి రమణయ్య ఆనందరాజు అశోక్ కుమార్ ఫారూఖ్ మరియు సురేంద్రనాథ్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా పాఠశాల ఉపాధ్యాయులందరికి బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది.

కోలాహలం.. వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రం లోని చక్కవాండ్లపల్లె వినాయకుడి నిమర్జ నం మహోత్సవం శుక్రవారం కోలాహల ంగా జరిగింది. మధ్యాహ్నం లడ్డూ వేలం పాట అనంతరం కమిటీ సభ్యులు డప్పు వాయిద్యాల మధ్య బాణాసంచాతో బాల గ ణేషున్ని గ్రామోత్సవం నిర్వహించారు. డీజే వాయిద్యాల నడుమ యువత నృత్యాలతో జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై అంటూ హోరెత్తించారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి గంగమ్మ ఒడికి చేర్చారు.

కళాశాల అభివృద్ధికి తోడ్పాటు

విశాలాంధ్ర-పీలేరు: ఆధ్యాత్మికంగా అల నాటి దశరథుడికి ఒకేసారి అది రథాలను నడపగలవాడని అర్థం ప్రస్తుతం ఇప్పటి ప్రధాత దశరథుడు ఒకేసారి వంద రథచక్రా లువచ్చి నేటి తరం విద్యార్థులకోసం, వారి భవిష్యత్తుకోసం కృషి చేస్తున్నామని అధ్యాప కులు, ఉపాధ్యాయులు అడిగిన వెంటనే మారు మాట్లాడకుండా తన అపన్నాహస్తల తో చేయూత అందిస్తున్న ప్రస్తుత దసరా థుడే డాక్టర్ దసరాధరెడ్డి.విద్య అంటే జ్ఞానా న్ని, నైపుణ్యాలను, సంస్కృతిని పెంపొందిం చడం, అది ఒక నిరంతర ప్రక్రియ. ఇది సామాజిక వికాసానికి, మానవుల దాగివున్న శక్తులను వెలికితీయడానికి ఉపయోగపడు తుంది. విద్యా వ్యవస్థలో ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అన్ని స్థాయిలు ఉంటాయి, వీటిలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు ఉన్నాయి. విద్యార్థులందరికీ నాణ్య మైన విద్యను అందించడమే లక్ష్యంగా జాతీ య విద్యా విధానం వంటివి అమలు జరుగు తున్నాయి. విద్యద్వారా పరిజ్ఞానం, ధనాత్మక తీర్పు, జ్ఞానాన్ని పొందవచ్చును సామాజికా భివృద్ధి సంస్కృతిని వారసత్వంగా అందిస్తూ సమాజాన్ని ముందుకు మానవునిలో దాగివు న్న సామర్థ్యాలను వెలికితీసి, వారిని మెరు గైన వ్యక్తులుగా తీర్చిదిద్దడం విద్యార్థులకు నిర్దిష్ట నైపుణ్యాలను నేర్పడం ద్వారా వారిని సమాజంలో నిలదొక్కుకునేలా చేస్తుంది కాబట్టి ప్రస్తుత సమాజంలో ఇప్పుడున్న పరిస్థితులలో విద్యనుప్రముఖ పారిశ్రామిక వేత్త దాత ప్రదాత అమాక్స్ సీఈఓ డాక్టర్ దశరథ రెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పీ లేరు చిత్తూరు చవటగుంట కార్వేటి నగరం, పెనుమూరు పూతలపట్టు సోమల చంద్రగిరి పాఠశాలలకు కళాశాలలకు బలోపేతం చే స్తూ విద్యను ప్రోత్సహిస్తూ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కంప్యూటర్లను వితరణ చేస్తూ కళాశాల అభివృద్ధికై తోడ్పాటును అం దిస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి బాలి కల జూనియర్ కళాశాలకు ఆడిటోరియం నిర్మాణ పనులు చకచకా కొనసాగుతున్నా యి. డాక్టర్ దశరథ రెడ్డి చంద్రగిరిబాలికల జూనియర్ కళాశాలకు ఆడిటోరియం నిర్మా ణ పనులకు తోడ్పాటును అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ జిల్లా ప్రాంతీయ విద్య శాఖ అధికారి, డీఐవిఓ, ప్రిన్సిపాల్ రాజశేఖరరెడ్డి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది డాక్టర్. దశరద రెడ్డి కీ అభినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రి ఆదేశాలతో ఆటో అందజేత

విశాలాంధ్ర-రాజంపేట: ముఖ్యమంత్రి చం ద్రబాబు రాజంపేట పర్యటన సందర్భంగా పెన్షన్ ఇచ్చే సమయంలో నడవలేని ఆ బాధితురాలికి అండగా ఉండేందుకు ఆమె భర్త కోరిక మేరకు శుక్రవారం ఈ ఆటోను రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహ న్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ మనం ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, ఒక కుటుంబానికి ఆసరాగా ముఖ్యమంత్రి గారికి తనకి ఆటో అందిస్తే కుటుంబాన్ని పోషించుకుంటానని అడిగిన వెంటనే ఈ ఆటోను ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చమర్తి కార్యాలయం దగ్గర ఆయన చేతులు మీదుగా అందజేయడం చాలా ఆనందంగా ఉందని, నాయకత్వం అంటే ఒకరిని నిలబెట్టినప్పుడే అది నిజమైన నాయకత్వం అవుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలం అనం తరాజుపేట గ్రామపంచాయితీ పరిధిలోని జెడ్పీ హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయు లు తెలుగు మాష్టారు సుబ్రమణ్యంరెడ్డి తో పాటు ఉపాద్యాయుల అందరికీ ప్రధానోపా ధ్యాయురాలు లలితకుమారి అధ్యక్షతన 10వ తరగతి విద్యార్దులు ఉపాద్యాయులకు శాలు వా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానిం చారు. మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాద్యాయులను సన్మానించారు. ఈ సంద ర్భంగా తెలుగు మాష్టారు సుబ్రమణ్యంరెడ్డి మాట్లాడుతూ స్ఫూర్తి నింపిన గురువులే జీవిత మార్గదర్శకులు అని పేర్కొన్నారు.

విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. భవిష్యత్తులో గురువులను మరవరాదన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, రత్నం, శరత్ బాబు, రాజునాయక్, సుధ, ప్రకాష్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

టపాసులు పేలి యువకుడు మృతి

- బాధిత కుటుంబంలో తీవ్ర విషాదం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల ప రిదిలోని రేకలకుంట పంచాయతీ బాగాదు పల్లెలో గత శుక్రవారం 29 తేదీన వినాయక చవితి సంధర్బంగా వినాయకుడిని ఊరేగిస్తు న్న సమయంలో ప్రమాదవశాత్తు టపాసులు పేలి యువకుడు కుమ్మితి పాలకొండయ్య (35)కు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమి త్తం హుటాహుటిన 108 అంబులెన్సులో బ ద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యు ల సూచనల మేరకు కడప రిమ్స్‌కు తర లించడం జరిగింది. మెరుగైన చికిత్స కోసం తిరుపతిలోని రమాదేవి మల్టీ సూపర్ స్పె షాలిటి ఆసుపత్రికి తరలించగా గత వారం రోజులుగా చికిత్స పొందుతూ దురదృష్టవ శాత్తు శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ యువకుడు టిడిపి కార్యకర్తగా పార్టీ కోసం చురుగ్గా పనిచేసేవాడని కుటుంబ సభ్యులు

తెలిపారు. మృతిచెందిన వ్యక్తికి భార్య, ముగ్గు రు పిల్లలు ఉన్నట్లు తెలుస్తుంది. తమ కుటుం బానికి పెద్దదిక్కుగా ఉన్నటువంటి వ్యక్తి మరణించడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాధఛాయలు అలుముకున్నాయి. తమను ప్రభుత్వం ఆదుకోవాలని మృతుడి భార్య పిల్లలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

హత్యాయత్నం కేసులో 6 మంది అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లె: హత్యాయత్నం కేసు లో 6మంది నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ మహేంద్ర తెలిపారు. స్థానిక రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిందితుల ని అరెస్టు చూపించారు. అరెస్ట్ కు సంబం ధించి డిఎస్పి మహేంద్ర మాట్లాడుతూ మదన పల్లె పట్టణం బికేపల్లి కాలనీకి చెందిన షేక్ సలీం భాషా కు రాయచోటికు చెందిన షేక్ జావేద్, షేక్ షామీర్ హుస్సేన్ లకు ఆస్తి తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో గత కొద్ది కాలంగా ఇరు కుటుంబాల వారు పలుమార్లు ఘర్షణలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో ఎలాగైనా మదనపల్లి బీకే పల్లి కాలనీలో ఉన్న షేక్ సలీం బాషా చెందిన ఇంటిని స్వాధీనం చేసుకోవాలన్న ఆవేశంతో షేక్ జావేద్, షేక్ షామీర్ హుస్సేన్ లు తన బంధువులైన షేక్ ఇలాహీ, వేంపల్లి మస్తాన్, షేక్ అమీర్ సాహెబ్, కొమ్మిరి శెట్టి విశ్వనాథ్ లను వెంటబెట్టుకొని ఈనెల 3 తేదీ ఉదయం మదనపల్లె పట్టణంలోని బీకేపల్లి కాలనీకి వచ్చారు. ఇంటి ముందు గేట్ ను ధ్వంసం చేస్తుండగా కింద పోర్షన్ లో అద్దెకుంటున్న బుక్యా రమేష్ నాయక్ ఎందుకలా చేస్తున్నారని

అడ్డగించాడు. మొదట గేట్లు తీయాలని బలవంతం చేయగా, రమేష్ నాయక్ తీయకపోవడంతో వెంట తెచ్చుకున్న పెట్రోల్ పోసి ఇప్పంటించారు. అంతేకాకుండా అటు గా వచ్చిన స్థానికుడు ప్రశ్నించడంతో అతని ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు. ఈ సమయంలో 100 ద్వారా సమాచారం అందు కున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరడం తో నిందితులు పరారయ్యారు. ఈశ్వర్ నాయ క్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీ సులు దర్యాప్తు చేపట్టి నిందితులను స్థానిక రామారావు కాలని ఆటోస్టాండ్ వద్ద అరెస్టు చేశారు. కేసు పురోగతి సాధించడంలో, నింది తులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లాను అభినందించారు.

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

విశాలాంధ్ర-గాలివీడు: ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని సరస్వతీ విధ్యానికేతన్ పాఠశాల కరెస్పాండెంట్ పొట్లీ వెంకట్రెడ్డి పే ర్కొన్నారు. శుక్రవారం డా.సర్వేపల్లి రాధాకృ ష్ణన్ జయంతిని పురస్కరించుకుని నూలివీడు లోని సరస్వతీ విధ్యానికేతన్ పాఠశాలలో గురు పూజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజ పోకడలను దృష్టిలో పెట్టుకుని, ఉత్తమ పౌరులను తయారు చేసే గురుతర బాధ్యత

ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని గుర్తుకుచేశారు. ఈకార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రికి ఘనస్వాగతం పలికిన మంచూరు

విశాలాంధ్ర-అట్లూరు: బెంగళూరు వచ్చేసిన ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులును ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శు భాకాంక్షలు తెలిపారు. బెంగళూరు విమానాశ్రయంలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నివాసానికి మంత్రి కొల్లు రవీంద్ర, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులును తీసుకెళ్లి తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల క్రియాశీల నాయకులు ఆరవ

శ్రీనివాసులు రెడ్డి మంచూరు అనుచర వర్గం తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

లక్ష్మి రెడ్డిని ఘనంగా సన్మానించిన నేతలు

విశాలాంధ్ర-ఖాజీపేట: మండల తెలుగుదే శం పార్టీ అధ్యక్షునిగా ఉన్న తిప్పిరెడ్డి లక్ష్మి రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గ్రంథాలయం డైరెక్టర్‌గా నియమించింది. ఈ సందర్భం గా మండల తెలుగుదేశం పార్టీ నాయకు లందరూ శుక్రవారం తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి స్వగ్రామంలోని స్వగృహం వద్ద శాలువలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల టీ డీపీ కార్యాలయంలో శు క్రవారం లబ్ధిదారు లకు తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో పేద ప్రజలకు అండగా వారి కి చేదోడు వాదోడుగా ఈ కూటమి ప్రభు త్వం అండదండలు ఉంటాయనే భావన కల్పించాలని ఉద్దేశంతో ఈ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు కేటాయించడం జరు గుతున్నది అన్నారు. ఈ సందర్భంగా మారె డ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్య లు పరిష్కరించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారని, ఈ చెక్కులు అందించడం వల్ల చాలా కుటుం బాలు ఆర్థికంగా ఉపశమనం పొందుతారు అన్నారు. పులివెందుల ప్రాంతానికి మరింత నిధులు రప్పించి అభివృద్ధి చేయడం మా లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

11మంది పేకాటరాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట పట్టణ పరిధిలోని వెంకటపల్లి రోడ్డులోని భవాని నగర్ సమీపంలో శుక్రవారం పేకాట ఆడు తున్న 11మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 15వేల రూపాయల నగ దును స్వాధీన పరుచుకున్నట్లు సీఐ నాగార్జు న తెలిపారు. ఆయన మాట్లాడుతూ భవాని నగర్‌లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం తో ఎస్ఏ వెంకటేష్, సిబ్బంది అందడంతో పేకాట స్థావరం పై దాడి చేసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ విద్య సాగర్ నాయుడు ఆదేశాల ప్రకారం అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై ఉక్కు పాదం మోపుతామని చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

రూ.1.18లక్షలు పలికిన లడ్డు

విశాలాంధ్ర-సుండుపల్లె: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయక నగర్లో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద గురువారం రాత్రి లడ్డు వేలం పాటతో పాటు ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లడ్డు వేలంపాటను వినాయక నగర్ లోని కీర్తిశేషులు శివ కుమారుడు నరేష్ లక్ష 18 వేలకు పాడి దక్కించు కోవడం విశేషం. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దొరస్వామి నాయుడు, అరుణ్‌నా యుడు, అశోక్‌నాయుడు, మాలేపాటి సురేష్‌నాయుడు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వైభవంగా పోలేరమ్మ రథోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: స్థానిక పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి శుక్రవారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలేరమ్మ రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు ప్రసాద్, మిథున్, సిబ్బంది సుబ్బరాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-బద్వేలు: మదర్‌థెరిసా సేవా గుణాలు ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని దివ్యాంగుల సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బంక ప్రసన్నకుమార్, దళిత పోరాట సమితి జిల్లా కార్యదర్శి పడిగ వెంకటరమణ అన్నారు. శుక్రవారం మదర్‌థెరిసా 28వ వర్ధంతి సందర్భంగా షాలోమి అనాథ పిల్లలకు ఆశ్రమంలో బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దివ్యాంగులు వెంకట సుబ్బయ్య, ముత్యాల రమణ, ఖాదరబాషా, బాబు, మస్తం కేశవయ్య, కొండయ్య, ఓబయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాల ని సిపిఐ మండల కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు అనారోగ్య భారిన పడ్డి ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు అప్రమత్తమై తగిన వైద్య సేవలు అందించి సూచనలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, సుజన్‌కుమార్, సురేంద్రలు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని సోమిరెడ్డిపల్లి పంచాయతీ కొండవారుపల్లికి సిసి రోడ్డు పనులు ప్రారంభమైయ్యాయి. శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులను సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ యల్లటూరి సాంబశివారెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు,, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిట్స్‌లో ఘనంగా ఓణం పండుగ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఓణం పండుగను విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ యెన్ ద్వారకానాథ్ పాల్గొని, పండుగలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు అని. ఒక్కో రాష్ట్రంలో జరుపుకునే పండుగలు ఆయా రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబిస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో సంక్రాంతి, తెలంగాణలో బతుకమ్మ, బోనాలు, తమిళనాట దీపావళి ఎంత ప్రసిద్ధి చెందాయో, కేరళ రాష్ట్ర పండుగ ఓనం కూడా ఆ రాష్ట్ర సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఈ ఓణం పండుగ సమానత్వం, ఐకమత్యం, సంతోషాన్ని ప్రతిబింబిస్తుందని, విద్యార్థులు ఇలాంటి వేడుకల ద్వారా భారతీయ సంప్రదాయాల వైభవాన్ని తెలుసుకోవాలని సూచించారు. భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లుగా వర్ధిస్తూ యూనివర్సిటీ లోని విద్యార్థులు కేరళ సంప్రదాయాలకు అనుగుణంగా పూలతో అలంకరించిన పువ్వుల ముగ్గు, సాంప్రదాయ నృత్యాలు, పాటలు, ఆటలతో వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ కల్చరల్ కో ఆర్డినేటర్ ప్రదీప్‌కుమార్, సాక్ కోఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

శాంతి ర్యాలీలో మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు శుక్రవారం నిర్వహించిన శాంతి ర్యాలీలో శాసనమండలి మాజీ సభ్యులు దేవగుడి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ప్రవక్త సర్వ మానవాళికి శాంతి సందేశం ఇచ్చారని ఈ సందర్భముగా దేవగుడి గుర్తు చేశారు. సమాజంలో శాంతి, సామరస్యం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సంకల్పించాలని నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. దాతృత్వం, ఐకమత్యం, సర్వ మానవ సమానత్వం ప్రపంచమంతా వెల్లివిరియాలని దేవగుడి పేర్కొన్నారు.

అంజాద్ బాషాకి పలువురి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు పలువురు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం అంజాద్ బాషా మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 1500వ జయంతిని పురస్కరించుకుని ప్రపంచంలోని ముస్లింలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 27న కడప ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మిలాద్ ఉన్ నబీ "నా తీయే మెహఫిల్" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అలీ అక్బర్, అజ్మతుల్లా ఖాన్, కోఆప్షన్ సభ్యుడు హరూన్ బాబు, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆదిత్య, కడప మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇబ్రహీం, వైసీపీ నాయకులు ఫజల్ పాల్గొన్నారు.

యూరియా కొరత తీర్చకుంటే ఆందోళన

- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్: రైతులకు యూరియా కొరత తీర్చకుంటే ఆందోళన బాట పడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎరువుల కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. సిపిఐ, రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు ఈనెల 8న అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు పెద్దఎత్తున హాజరై ఆందోళనను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి మద్దిలేటి, మల్లికార్జున, శివశంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పోలయ్య, చెన్నయ్య, వెంకటరమణ, కొండయ్య, పకీరప్ప, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

గురువులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్: గురుపూజోత్సవం సందర్భంగా శుక్రవారం కడప నగరంలోని ఎర్రముక్కపల్లె రాజు హైస్కూలులో గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు బహుమతులను ప్రదానం చేసిన ఆ పాఠశాల కరస్పాండెంట్స్ మాసా కోదండ రామ్, నరసింహులు, ఓబయ్య.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్రిమూర్తల తో ఒక్కటైన రూపం గురు అన్నారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం పొందిన విశిష్ట వ్యక్తిత్వం. గురువుకే దక్కుతుందన్నారు.మట్టిలో మాణిక్యాలను వెలికితీసిన ఘనత గురువులకే దక్కుతుందన్నారు. వేలుపట్టి నడిపించకపోయినప్పటికీ... తప్పటడుగులు వేయకుండా చూసే గురుతర బాధ్యత ఆయనది. నవమాసాలు అమ్మ కడుపులో ఉండి ..ఓ మూడేళ్ళు తండ్రి వేలు పట్టి నడిచిన తర్వాత మనమంతా అడుగుపెట్టే తొలి మజిలీ పాఠశాల.. మన ఉజ్వల భవిష్యత్తుకు తల్లి గర్భంలోనూ, తండ్రి లాలనలోనూ పడిన బీజాన్ని మహావృక్షంగా మార్చే బాధ్యత గురువుదే. అన్నారు.అందుకే గురువంటే మనిషి మాత్రమే కాదు మానవ రూపంలో ఉన్న దైవం. అంతటి విశిష్టత ఉన్న గురువులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత. ఉపాధ్యాయులను గౌరవించడం అంటే మనం మనల్ని గౌరవించుకోవడం, దేశాన్ని, సమాజాన్ని, మన ధర్మాన్ని గౌరవించడం, సత్కరించడం. జ్ఞానాంధకారంలో ఉన్న నాకు జ్ఞానం అనే వెలుగు నిచ్చి ,నా జీవితానికి మార్గం చూపిన నా గురువులకు మరియు సమాజాన్ని నిర్మించే పరిశ్రమలో శ్రామికులుగా తమ జ్ఞానాన్ని, శక్తిని చివరకు తమ జీవితాలను ధారపోస్తున్న నాతోటి సహచర గురువులకు "ఉపాధ్యాయ దినోత్సవ" శుభాకాంక్షలను తెలియచేసారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమ పుట్టరాదు - దోమ కుట్టరాదు

- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

విశాలాంధ్ర-వేముల: వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెస్తవారిపల్లి సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఫ్రైడే - డ్రైడే కార్యక్రమము నిర్వహించడమైనది.ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ వర్షాలు పడుతున్నాయి కాబట్టి ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి అని, తొట్లు, నీటి డ్రమ్ములు, నీరు నిల్వ ఉంచుకొనే ఇతర పాత్రలపైన మూతలు ఉంచాలి అని, ఒక దోమ ఒక్కసారికి వంద నుండి రెండు వందల వరకు గుడ్లు పెట్టును కావున దోమను లార్వా దశలోనే అంతం చెయ్యాలి అని దోమ గుడ్లు సాధారణంగా నీటి ఉపరితలంపై పెడతాయి.దోమ యొక్క జీవన చక్రం నాలుగు దశల్లో జరుగుతుంది.గుడ్డు దశ: నీటిలో పెడతాయి, 2-3 రోజుల్లో లార్వా అవుతాయి. లార్వా దశ : నీటిలో జీవిస్తుంది, 7-10 రోజులు ఉంటుంది. ప్యూపా దశ: 2-3 రోజులు ఉంటుంది, తర్వాత పెద్ద దోమగా మారుతుంది.పెద్ద దోమ దశ: నీటినుంచి బయటకు వచ్చి ఎగరడం మొదలు పెడుతుంది. దోమల ద్వారా వచ్చే ప్రధాన వ్యాధులు,ఏడిస్ దోమ ద్వారా డెంగ్యూ, చికున్‌గునియా,అనోఫిలిస్ దోమ ద్వారా మలేరియా,క్యులెక్స్ దోమ ద్వారా ఫైలేరియాసిస్, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ మొదలగు వ్యాదులు వస్తాయి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో హెల్త్ సూపర్ వైజర్ రమేష్, ఆరోగ్య కార్యకర్త శ్రీనివాస రావు ఆశా కార్యకర్త లక్ష్మీదేవి పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-బద్వేలు: కీటక జనిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు నరసింహారెడ్డి, సుబ్బరాయుడు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి టి.జి.పల్లి, వీరపల్లి, వెంకటాద్రి నగర్, రామాంజనేయనగర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని సూచించారు. ప్రజలకు కూడా అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ అధికారి యంగయ్య, హెల్త్ అసిస్టెంట్స్ జనార్దనరావు, వెంకటసుబ్బయ్య, నాగేశ్వర రావు పాల్గొన్నారు.

రైతులను దగా చేసిన కూటమి ప్రభుత్వపాలన

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రంలో అధికా రంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతులకు శాపంగా మారిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కామసాని చెన్నకేశవరెడ్డి తీవ్రస్థాయిలో మం డిపడ్డారు. శుక్రవారం రాయచోటి వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల వైఎస్ఆర్ సిపి రైతు విభాగపు అధ్యక్షులతో కలసి ఆయన విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. గత 14 నెలల పాలనలో ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క పంటకైనా కనీస మద్దతు ధర ప్రకటించలేదని ఆరోపించారు. ఖరీఫ్ పంటల సాగు ముమ్మరంగా కొనసాగుతున్న సమయంలో యూరియా వంటి ప్రధాన ఎరువులు సకాలంలో సరఫరా చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లి మండల రైతు విభాగం అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, రామాపురం మండల రైతు విభాగం అధ్యక్షులు నాగ బసిరెడ్డి, లక్కిరెడ్డిపల్లి మండల రైతు విభాగం అధ్యక్షులు మల్ రెడ్డి, రాయచోటి మండల రైతు విభాగం అధ్యక్షులు రమణారెడ్డి పాల్గొన్నారు.

విశ్రాంత ఈవో రాఘవరెడ్డి మృతి

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో నివాసముంటున్న దేవాదాయ శాఖ విశ్రాంత ఈవో వీర రాఘవరెడ్డి మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాఘవరెడ్డిని పది రోజుల క్రితం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శుక్రవారం 10 గంటల ప్రాంతంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస వదలారు. రాఘవ రెడ్డి మృతి పట్ల బంధువులు, మిత్రులు ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు జన విజ్ఞాన వేదిక సత్కారం

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్: గురుపూజో త్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రక టించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న గురువులకు శుక్రవారం జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శివ రాం, అధ్యక్షులు సమీర్ భాష, అభినం దనలు తెలియజేశారు. ఈసందర్భంగా వా రు మాట్లాడుతూ. విద్యారంగంలో అంకితభావంతో కృషి చేస్తూ, విద్యార్థుల్లో జ్ఞానార్జన తపనను, సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన ఈ ఉత్తమ ఉపాధ్యాయులు, భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయులు. కావాలన్నారు వీరి కృషి సమాజ అభ్యున్నతికి, మానవ వనరుల వికాసానికి దోహదం చేస్తుందని మేము విశ్వసిస్తున్నాంఅన్నారు.మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురుపూజోత్సవ దినోత్సవం జరుపుకుంటున్నామని అసందర్భంగా మనం భావి పౌరులైన విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే గురువులు అందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలను తెలుపుతున్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే అన్నగారిన వర్గాల అభ్యున్నతికి వారి చదువుల కోసం ఆమె చదువుల తల్లిగా మారి ఆమె చేసిన కృషిని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని గురుపూజోత్సవ దినోత్సవంగా మార్చి మహిళలకు స్ఫూర్తిదాయకంగా చేయాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ పక్షాన జనవిజ్ఞాన వేదిక నాయకులు ఉపాధ్యాయుడు షేక్ ఖాసిం హుల్లిని, యుటిఎఫ్ నాయకులు గోపీనాథ్ ని, జన విజ్ఞాన వేదిక బద్వేల్ మండల అధ్యక్షులు శివప్రసాద్ ని, బి కోడూరు మండలం మేకవారిపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తులసి రామ కృష్ణని, స్కౌట్ మాస్టర్ వెంకటసుబ్బయ్య ని భాకరా పేట హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి కేసమ్మ తదితరులను సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కమిటీ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి జనవిజ్ఞాన వేదిక గౌరవ సలహాదారులు పిళ్లా కుమారస్వామి రెడ్డి తదితరులు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

వీధిలైట్ల సమస్యపై స్పందన

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ మెయిన్ బజార్లోని వీధిలైట్లు చాలా చోట్ల పని చేయలేదు. దీంతో ఆప్రాంత ప్రజలు విషయాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితిష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి బద్వేల్ మున్సిపాలిటీ కమిషనర్ విషయం చెప్పగా కమిషనర్ స్పందించి పోలీస్ స్టేషన్ దగ్గర నుంచి చెరువు కట్ట ఆంజనేయస్వామి గుడి దగ్గర వరకు 20లైట్లు శుక్రవారం ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే స్పందించినందుకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని కుమ్మరపల్లి పంచాయతీ సురక వాండ్లపల్లె లో శుక్రవారం వినాయకుని నిమజ్జనం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా నైవేద్య లడ్డు వేలం పాటలో కోటిరెడ్డి. బ్రదర్స్ రూ. 65వేలకు దక్కించుకున్నారు.

10న చేపల చెరువు వేలం పాట

విశాలాంధ్ర-చెన్నూరు: మండలంలోని రాచిన్నాయపల్లె పంచాయతీలోని చెరువులో చేపల పెంపకానికి సంబంధించి వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి సుప్రియ తెలిపారు. ఈ నెల 10 గంటలకు పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ వేలం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి వున్న వారు వేలంలో పాల్గొనాలని కోరారు.

అంధకారములో 13వ వార్డు

విశాలాంధ్ర-బద్వేలు: పట్టణ పరిధిలోని 13వ వార్డు మహబూబ్నగర్ రత్నం స్కూల్ దగ్గర మసీదు దగ్గర గ నెలరోజుల నుండి వీధి దీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి వీధి దీపాలను పునరుద్ధించాలనీ వార్డు ప్రజలు కోరుచున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ-పెద్ద తిప్పసముద్రం: మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అన్నారు. స్థానిక కోదండ రామస్వామి దేవాలయంలో నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు తగు సూచనలు అందించాడు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొత్తకోట శ్రీకాంత్ నాయకులు పులి నాగేంద్ర రెడ్డి, మోహన్, గోపాల్ రెడ్డి, గోల్డెన్ వాలి రమణారెడ్డి, వెంకటనారాయణ, శివయ్య, శంకర తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- పెద్ద తిప్పసముద్రం: స్థానిక విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. లక్ష్మి ,అన్నపూర్ణేశ్వరి, పార్వతి దేవి అమ్మవారికి అభిషేకాలు మహిషాసుర మర్దిని స్తోత్ర పారాయణం. పూర్ణాహుతి పూజలు ఘనంగా జరిగాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సౌభాగ్యమ్మ

విశాలాంధ్ర-గాలివీడు: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన కానాల సౌభాగ్యమ్మ శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈమె ప్రస్తుతం గాలివీడు మండలంలోని నూలువీడు జడ్పీ ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నది. 1998లో నిర్వహించిన డీఎస్సీలో ఈమెకు మొదటిసారి ఎస్జీటీలో దువ్వూరు మండలంలో ఉపాధ్యాయురాలుగా నియామకం జరిగింది. అప్పటి నుంచి 15సంవత్సరాలుగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా సేవలందించారు. తదనంతరం ప్రమోషన్ మీద స్కూల్ అసిస్టెంట్‌గా 11సంవత్సరాలు పనిచేసింది. తాను చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేసి సత్కరించటం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పద్మనాభ రెడ్డి

విశాలాంధ్ర-సింహాద్రిపురం: మండలంలోని స్థానిక జిల్లా ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న పోచం రెడ్డి పద్మనాభరెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం నాడు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకున్నారు. ఆయన పాఠశాలలో ఆధునిక లాంగ్వేజ్ ల్యాబ్ ఏర్పాటు చేసి పాఠశాలల్లో విద్యార్థులకు క్రమశిక్షణ కూడిన విద్యను ఎప్పటికప్పుడు అందిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ విద్యారంగ అభివృద్ధికి చేసిన కృషి పదవ తరగతి ఫలితాలు సాధించిన రి విజయాలు గుర్తించిన కడప జిల్లా విద్యా శాఖ అధికారులు ఆయనను ఘనంగా సన్మానించి అవార్డుకు ఎంపిక చేశారు అవార్డు రావడం సింహాద్రిపురం పాఠశాల గర్వ కారణమని ఉపాధ్యాయులు కొనియాడారు. పాఠశాలలోని రవీంద్ర జయప్రకాశ్ రెడ్డి సూర్య చంద్రారెడ్డి భాస్కర్ రెడ్డి మరియు ఉపాద్యాయులు ఆయనని అభినందించారు.

రైతుల సమస్యలపై పోరుబాటకు తరలిరావాలి

విశాలాంధ్ర-సిద్దవటం: రైతుల సమస్యలపై వైసీపీ నిర్వహించే పోరుబాటకు తరలిరావాలని సిద్దవటం మండల వైసీపీ కన్వీనర్ సింగం నీలకంఠా రెడ్డి మండలంలోని రైతులకు పిలుపునిచ్చారు. మండలంలోని మాచుపల్లిలో శుక్రవారం వైసీపీ కన్వీనర్ సింగం నీలకంఠా రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతులకు రైతు భరోసా పడక ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతన్నల సమస్యలపై ఈ నెల 9వ తేదిన అన్నమయ్య జిల్లా, కడప జిల్లా కేంద్రంలో తలపెట్టిన వైసీపీ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రైతు విభాగం మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి, రాజంపేట నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు కేవి సుబ్బయ్య, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, రైతులు మల్లేశ్వర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి మార్గదర్శకం ఉపాధ్యాయులే

- ఉపాధ్యాయులకు మంత్రి చేతుల మీదుగా అవార్డులు

విశాలాంధ్ర-రాజంపేట: సమాజానికి మార్గదర్శకం ఉపాధ్యాయులే అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వృత్తిలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఉపాధ్యాయుల సహకారం వెలకట్టలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా వెన్నపూస వెంకటేశ్వర రెడ్డి, అరవ మోహన్ రావు,భారతి, చంద్రశేఖర్, వెన్నపూస వెంకటేశ్వర రెడ్డి అరవ మోహన్ రావు పి జనార్ధన్, డి కవిత ఆర్ మదలస,నాగేశ్వర్ గౌడ్, నర్సారెడ్డి చాంద్ బాషా లు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేస్తామన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన సహచర ఉపాధ్యాయులకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ రాజంపేట శాఖ తరపున వీరిని ఘనంగా సన్మానించి ఎస్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై సుబ్రహ్మణ్యం రాజు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యనారాయణ ఓబులేసు మల్లికార్జున మురళి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి శ్రీనివాసులకు అవార్డు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని వీరభద్రపురం గ్రామానికి చెందిన తుపాకుల శ్రీనివాసులు 2022 సంవత్సరంలో ఉపాధ్యాయునిగా అడుగుపెట్టి విద్యార్థులకు విద్యాబోధనలతోపాటు మంచి క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయునికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా బ్రహ్మంగారి మఠం మండల వాసికి ఉత్తమ అవార్డును ఉపాధ్యాయునిగా తుపాకుల శ్రీనివాసులకు ప్రశ్నోత్త పత్రం జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్లు శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ, జీవి అశోక్ కుమార్, జిల్లా విద్యాశాఖ, అధికారి ఎమ్మెల్సీ లు రాంగోపాల్ రెడ్డి రాంచంద్రారెడ్డి వారి చేతుల మీద ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను మొట్టమొదటి సారిగా 20022 ఉపాధ్యాయునిగా ఎస్ గొల్లపల్లి పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసే అక్కడి నుండి ఎద్దులాయ పల్లె, పాపిరెడ్డి పల్లె బ్రహ్మంగారిమఠం మండల కేంద్ర పరిధిలోని ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా తుపాకుల శ్రీనివాసులకు పనిచేస్తూ విద్యార్థులను చక్కటి విద్యా బోధనలతో పాటు వారిని క్రమశిక్షణతో విద్యాబోధన నేర్పించిన ఉపాధ్యాయునికి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డును అధికారుల చేతుల మీదుగా అవార్డును అందజేశారు ఇలాంటి ఎన్నో అవార్డులను అందుకోవాలని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు తోట ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురువులను గౌరవించడం ఉత్తమ సంస్కారం: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: భారతీయ సంస్కృతి గురువులకు విశిష్ట స్థానం కల్పించిందని, గురువులను గౌరవించడం ఉత్తమ సంస్కారానికి నిదర్శనం అని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెండ్లిమర్రి మండలం, గుర్రాల చింతలపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు వైవి మునీశ్వర్ రెడ్డిని , వేంపల్లి రాజీవ్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చప్పిడి శిరీషను, వేంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ టీచర్ బి గోపాల్ నాయక్‌ను, అల్రెడ్డిపల్లి సెకండరీ గ్రేడ్ టీచర్ సి జి గోవర్ధన్‌ను ఘనంగా సన్మానించారు. శాలువలతో సత్కరించి, వారికి గొడుగులు బహూకరించారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరీ సోదరులకు తులసి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

గురువులకు విద్యార్థుల ఘన సన్మానం

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శుక్రవారం విద్యార్థులు తమ గురువులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంపొందింప చేసే విధంగా విద్యార్థులు సన్మానం బహుమతుల ద్వారా కృతజ్ఞతలు తెలపడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి జీవితాన్ని మార్చగల శక్తి గురువుకే ఉంది

విశాలాంధ్ర- చెన్నూరు : బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాలను సమర్పించి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి , చైర్పర్సన్ సరస్వతమ్మ , డైరెక్టర్ శ్రీమతి స్వాతిశ్రీకాంత్ మరియు ప్రిన్సిపల్ శ్వేతా పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను మరియు సర్వేపల్లి రాధాకృష్ణ ఔన్నత్యమును గురించి విద్యార్థులకు వివరించారు. ముఖ్య అతిథులు ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉపాధ్యాయులను అలరించారు. ఈ కార్యక్రమాలు విద్యార్థులందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణమంతా సందడితో నిండిపోయింది.

మిట్స్‌లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు టీచర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమం లో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్ మరియు అతిథులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు అని, మనకు జన్మనిచ్చి, లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే. మనకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అని అన్నారు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు. గురువు లేనిదే విద్య లేద అని, విద్య లేనిదే జ్ఞానం లేదని, జ్ఞానం లేకపోతే ఈ లోకం మనుగడే ఉండదు అన్నారు. అందుకే గురువే ఈ ప్రపంచానికి అధిపతని, గురువే మనకు ప్రత్యక్ష దైవం అని అన్నారు. ప్రతి విద్యార్థి భవిషత్తులో ఎంత సాధించిన, మొదటి మూలం అయిన గురువులని సత్కరించు కోవడం మన అందరి భాద్యత అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, జ్ఞానం, విలువలు, మరియు జీవిత నైపుణ్యాలను అందించే మార్గదర్శకులుగా, మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమం లో యెన్.సి.సి కో ఆర్డినేటర్ రాజేష్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గౌతమ్ పాఠశాలలో ఘనంగా ఓనం వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు: కేరళ రాష్ట్రం ప్రత్యేక పర్వదినమైన ఓనమ్ పండుగను స్థానిక గౌతమ్ పాఠశాలలో కేరళ ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వేషధారణలో పాల్గొని పువ్వులను అలంకరించి, సాంప్రదాయ ఆటలు, పాటలతో సందడి చేశారు. అనంతరం ఓనసద్యలో ప్రత్యేక వంటకాలను రుచిచూసి ఆనందించారు. పాఠశాల యాజమాన్యం సైజు థామస్ మరియు షింటో ఇమాన్యుల్ మాట్లాడుతూ ఓనం పండుగ ఐక్యత,సాంప్రదాయాల ప్రతీకగా ప్రసిద్ధి చెందిందన్నారు.ప్రతీ సంవత్సరం ఆగస్టు-సెప్టెంబర్ నెలల్లో పది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగలో పూలరంగోలి, వల్లి కలి ఆటలు,ఓనసద్య విందు ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంపై జీఎస్టీ రద్దు

- బాణసంచా పేల్చి హర్షం వ్యక్తం చేసిన ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కేంద్రప్రభుత్వం జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై 18% జీఎస్టీని రద్దు చేయడం పట్ల ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ఎదుట టపాసులు పేల్చి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సెప్టెంబర్ 22, 2025 నుండి జీఎస్టీ 18% నుండి 0%కి తగ్గుతుందని ప్రకటించారని అన్నారు. రెండు దశాబ్దాలుగా ఏఐఐఈఏ నాయకత్వంలో తాము చేసిన అవిరామ ప్రచారం, కూడగట్టిన ప్రజల మద్దతు ఈ విజయానికి కారణమని ఆయన అన్నారు. 2004-05 నుండి జీవిత బీమాపై సర్వీస్ టాక్స్ విధించారని, తర్వాత దీనిని జీఎస్టీగా మార్చారని ఆయన అన్నారు. తమ యూనియన్ కేంద్ర నాయకత్వం కేంద్ర ఆర్థిక మంత్రులు అరుణ్ జైట్లీ, నిర్మలా సీతారామన్, నీతి ఆయోగ్ సభ్యులకు వివిధ సందర్భాల్లో పలుమార్లు జీఎస్టీ రద్దు చేయాలని లేఖలు రాసింది అన్నారు. పలు మార్లు వందల మంది ఎంపీలను కలిసి జీఎస్టీ భారం బీమా వ్యాప్తికి ఎలా ఆటంకమో తమ వివరించినట్లు ఆయన తెలిపారు. 2024లో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 400 మంది అభ్యర్థులను కలిసి అభ్యర్థులను కలిసి జీఎస్టీ రద్దును మేనిఫెస్టోలో చేర్చమని కోరామని అన్నారు. 2024 లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జీఎస్టీ రద్దు చేయాలన్న తమ డిమాండ్ కు మద్దతు ఇచ్చారని అన్నారు. చివరకు సెప్టెంబర్ 3, 2025న జీఎస్టీ కౌన్సిల్ జీవిత, ఆరోగ్య ప్రీమియంలపై జీఎస్టీ రద్దు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. జీఎస్టీ రద్దు నిర్ణయాన్ని తమ స్వాగతిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ టపాసుల కాల్చుడు కార్యక్రమంలో యూనియన్ నాయకులు అవధానం శ్రీనివాస్, అక్బర్ బాషా, రాజు, వారిజాతమ్మ, పర్వీన్, రత్న కిషోర్, చిన్నయ్య, సాదక్, శీను, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జయంతి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు పట్టణం లోగల సృజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు మాజీ భారత రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ 137 వ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల కార్యక్రమం కరస్పాండెంట్ పాలేటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యాన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల కోలాటం అందరినీ అలరించింది బద్వేలు పట్టణ ప్రజాసంఘాలైన పట్టణ అభివృద్ధి సొసైటి, ఆర్యవైశ్య వర్తక సంఘం,పట్టణ ఆవాజ్ కమిటీ, జాతీయ బి.సి సంక్షేమ సంఘం,మాజీ సైనిక్ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ప్రభుత్వ పెన్షనర్ల సంఘ, మత్స్యకారుల సొసైటీ, యస్.సి.యస్.టి మానిటరింగ్ కమిటి నాయకులు కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన రిటైర్డ్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.మార్కారెడ్డి మాట్లాడుతూ రాధాకృష్ణన్ లాంటి మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషిచేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉపాధ్యాయులు,విద్యార్థులు హాజరయ్యారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ కళ్యాణమండపంలో గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయులను శాసనసభ్యులు షాజహాన్ బాషా శాలువాలతో సత్కరించి, మెమొరాండాలు అందజేశారు. అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ, విద్యావ్యవస్థ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని, వారు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ తన శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీకి రెడ్డీసాహెబ్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మదనపల్లె: తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, ఉపాధ్యాయుడు, భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తూ, భావితరాల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాద్యాయులు అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలను మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. రెడ్డీ సాహెబ్ తెలియజేశారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం ప్రతి ముస్లిం సోదరులకు మార్పు కలిగించే శుభ దినం అని ముస్లిం, సోదర, సోదరి మనలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలను మదనపల్లె తెలియజేశారు. మహమ్మద్ ప్రవక్త అనుసరించిన సూత్రాలను ప్రతి ముస్లిం పాటించేందుకు ప్రేరణ కల్పించేదే మిలాద్ ఉన్ నబీ అని వివరించారు.

పులివెందుల మెడికల్ కాలేజీని

ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్: రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలకు సంబంధించి కూడా ఏపీ మంత్రివర్గం తీసుకున్న పిపిపి (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) నిర్ణయాన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం పేదల అభివృద్ధిని కాంక్షిస్తున్నా అంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యాన్ని ప్రైవేటు చేతుల్లో పెడుతున్నాడని సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రంలో దాదాపు 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని మొదలుపెట్టారు. అందులో పులివెందుల మెడికల్ కాలేజ్ ఒకటి పులివెందుల లలోని మెడికల్ కాలేజ్ భవనాలు 90 శాతం పూర్తయి మెడికల్ కాలేజీలో అవసరమైన ఎక్సరే, సిటీ స్కాన్, ఎమ్మారై లాంటి పరికరాలు దాదాపుగా అమర్చిన తర్వాత ఏరియా హాస్పిటల్ గా ఉన్నప్పుడు 50ఓపి నుంచి మెడికల్ కాలేజీగా మారిన తర్వాత 500 ఓపి సంఖ్య పెరిగిన తర్వాత కూడా కూటమి ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పులివెందుల మెడికల్ కాలేజీకి కేటాయించిన 50 ఎంబిబిఎస్ సీట్లు రద్దు చేయమని అక్కడ భవనాలు పూర్తికాలేదు కనీస సౌకర్యాలు లేవు మెడికల్ కాలేజ్ నిర్వహించడం ఏమాత్రం సాధ్యం కాదని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకి లెటర్ రాసి పులివెందుల ప్రాంతంపై తనకున్న వ్యక్తిగత రాజకీయ ప్రతీకార ధోరణి బయటపెట్టారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కనీసం భవనాలను పరిశీలించకుండా మీడియా సమావేశంలో భవనాలే లేవు నిర్వహించడం ఎలా అని మాట్లాడ్డం ఇది ముమ్మాటికి కూటమి ప్రభుత్వానికి పులివెందుల ప్రాంత ప్రజల పైన పైన ఉన్న రాజకీయ వివక్షనేనని అర్థమవుతుంది మెడికల్ కాలేజీ అందుబాటులోకి రావడం ద్వారా ఆల్ ఇండియా ర్యాంకులు కలిగిన మెరిట్ విద్యార్థులు వివిధ రాష్ట్రాల నుంచి అనేకమంది మంది పేద విద్యార్థులు నాణ్యమైన వైద్య విద్య అభ్యసించే అవకాశం ఉంటుంది. అదేవిధంగా సత్యసాయి జిల్లాలోని కొంత ప్రాంతానికి అనంతపురం జిల్లాలోని కొంత ప్రాంతా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు త్వరితగతిన అందే అవకాశం ఉంటుంది ఇప్పటికైనా అపోలో సంస్థకి దారాదత్తంగా మెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేసే చర్యలు మానుకొని రాష్ట్ర ప్రభుత్వం రాబోయే విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కేటాయించిన సీట్లను కొనసాగిస్తూ ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్‌ని అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-కడప రూరల్: ఉపాధ్యాయ దినోత్సవంను బాలవికాస్ స్కూల్ యాజమాన్యం వారు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, డైరెక్టర్లు సుబ్బరాయుడు, గంగయ్యలు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని విద్యార్థులకు తెలియచేస్తూ అందరి సమక్షంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆకుతోట రమేష్

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం జరిగింది. ఈ నెల 7 వ తేదీ సాయంత్రం స్థానిక కల్యాణ మండపంలో జరిగే అభినందన సభలో అందరు పాల్గొని జయప్రదం చేయాలని ఆకుతోట రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏం సి చైర్మన్ ఆకుతోట రమేష్ మాట్లాడుతూ కార్యక్రమానికి మంత్రి అనగాని సత్యనారాయణ, సులూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ, పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపాటి గంగ ప్రసాద్, గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామ కృష్ణ, నెలవల సుబ్రహ్మణ్యం, కూటమి పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొంటారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీధర్, మేడా సాయి, అలీ భాయ్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో వెలుగుని పంచిన గురువులకు సత్కారం

విశాలాంధ్ర- పుత్తూరు :ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పుత్తూరు పట్టణం లోని మండల విద్యాశాఖ అధికారి తిరుమలరాజ ఉపాధ్యాయురాలు శుక్రవారం ఉదయం ఘనంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు నగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రముఖ నాయకులు ఘనంగా తిరుమల రాజులు సన్మానించారు. గురువులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి, శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మా జీవితాల్లో విద్యతో పాటు నీతి, క్రమశిక్షణ, విలువలను నేర్పిన మా గురువుకు కృతజ్ఞతగా ఈ సత్కారం చేశామన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం వంటి సందర్భాలు శిష్యులుగా మన ఋణాన్ని గుర్తు చేసే వేళలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు జిల్లా శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రముఖులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప గణపతిని దర్శించిన తుడా చైర్మన్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు నేతాజీ వీధిలోని శబరిమల అయ్యప్ప గణనాధుని తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, (తుడా) చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. శబరిమల అయ్యప్ప గణపతి మండపం వద్ద నిర్వాహకులు కాళహస్తి వాసు, దక్షిణాది కిరణ్ ల ఆధ్వర్యంలో తిరుచానూరు గ్రామ ప్రజలు తుడా చైర్మన్ కు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకొని హారతి ఇచ్చి గణనాథుని నిమజ్జనానికి సాగనంపారు.ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, తిరుచానూరు నేతాజీ వీధి వినాయక మండప నిర్వాహకులు ప్రతి ఏటా కొత్త తరహా ఆలోచనతో ప్రత్యేకంగా నిలుస్తున్నారని, భక్తుల ఆధ్యాత్మిక అభిరుచికి అనుగుణంగా శబరిమల అయ్యప్ప ఆలయ నమూనాతో గణపతి మండపాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని నిర్వాహకులను ప్రశంసించారు. అయ్యప్పను దర్శించు కోవటం కొంతమంది మహిళలకు వీలు కాదని, మహిళలు కూడా అయ్యప్ప గుడిని చూసినంత ఆనందం చందేలా ఈ మండపాన్ని తీర్చిదిద్దటం చాలా అద్భుతంగా ఉందన్నారు. గణపతి మండప ప్రాంగణంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో వాతావరణం భక్తిమయంగా మారింది. స్థానికులు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శబరిమల అయ్యప్ప గణనాధుని దర్శనానికి వచ్చిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం లడ్డు వేలంపాట నిర్వహించారు. లడ్డును తిరుచానూరు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి 22 వేలకు దక్కించుకున్నారు. అనంతరం గణనాథుని నిమర్జనానికి ప్రత్యేకంగా తిరుచిపై విహరిస్తూ తీసుకెళ్లారు. నిమర్జనానికి ముందు తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ గణనాథుని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు కూటమి నాయకులు సాయి రాయల్, ముని, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

హంద్రీ-నీవా జలాలు కుప్పానికి తెచ్చింది చంద్రబాబే: మాజీ ఎమ్మెల్సీ గౌని వారి

విశాలాంధ్ర - రామకుప్పం : కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా సుజల స్రవంతి నీటిని కుప్పం ప్రాంతానికి తీసుకొచ్చిన అపర భగీరథుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1989 లో హంద్రీ-నీవా సుజల స్రవంతి కి దివంగత నేత నందమూరి తారక రామారావు భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగిందని అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014 లో ప్రత్యేక నిధులు కేటాయించి పనులు ప్రారంభించి సుమారు గా 87 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందని అనంతరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రమౌళి 2017లో కాలువ పనులు జరగనీయకుండా రైతుల వద్దకు వెళ్లి కోర్టులో కేసులు వేయించి పనులు ఆపించారని 2019లో వైసిపి అధికారంలో ఉన్నప్పటికీ మిగిలిన 13 శాతం పనులు కూడా చేయలేకపోయారని ఎద్దేవా చేశారు కుప్పం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల కు చెందిన రైతులు ప్రజలు హంద్రీనీవా కాలువ వద్ద నిరసన తెలుపాలని కోరితే పోలీసుల ద్వారా అడ్డుకున్నారన్నారని ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మోసం చేసేందుకు అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2024 జనవరి 26న సినిమా సెట్టింగులా రాజుపేట గ్రామ సమీపంలో స్టార్ చేసిన నీటిని విడుదల చేయడం ప్రత ఒక్కరికీ తెలిసినవిషయమే అన్నారు మళ్లీ తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజులకే పనులు ప్రారంభించి సంవత్సరకాలంలో పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అంజనేయ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ , సీతాపతి, మహ్మద రఫీ, సురేష్, శంకరప్ప, మంజునాథ్, బాలు, సుబ్రి, తదితరులు పాల్గొన్నారు.

జైపూర్ రగ్స్ 'రగ్ ఉత్సవ్' ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: జైపూర్ రగ్స్ 'రగ్ ఉత్సవ్' ప్రారంభించామని జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌధరి తెలిపారు. ఈ రగ్ ఉత్సవంలో చేతితో తయారు చేసిన 14 వేలకు పైగా రగ్స్ ప్రదర్శనలో కలవన్నారు. భారతీయ నేతదారులు మన సంప్రదాయ ఆత్మను ఆధునిక డిజైన్‌తో తీర్చిదిద్దారన్నారు. ఈ సారి ఉత్సవం మరింత వైభవంగా ఉందన్నారు. ఈ ఏడాది రగ్ ఉత్సవ్ 2025లో ప్రత్యేకంగా ఎంపిక చేసిన కలెక్షన్‌లో ఆలం, జెనెసిస్, సవానా, కన్ఫ్లక్షన్, దా హన్, వుండర్‌కమ్మర్, కాలిడో, క్లాన్, బేసిస్, లాకునా, ఎర్వే, ఇండస్‌బార్, నోమాడిక్ థ్రెడ్స్, అకార్, కాంటూర్ వంటి సిగ్నేచర్ కలెక్షన్లు ఉన్నాయన్నారు. గ్రామీణ కళాకారుల ఊహాశక్తి నుంచి నేరుగా పుట్టుకొచ్చిన సుమారు 200 ప్రత్యేకమైన మంచాహా రగ్స్ కూడా ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణ అన్నారు. రెండు వేల వింటేజ్ రగ్స్ (30%- 50 ఏళ్లు), 250 యాంటిక్ రగ్స్ (100 ఏళ్లకు పైబడినవి) కలవన్నారు. ఇవన్నీ చూస్తే ఇది అత్యంత విస్తృతమైన రగ్ ప్రదర్శనలలో ఒకటిగా నిలుస్తుందన్నారు. ప్రపంచ వ్యాపార పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ఎగుమతులపై అధిక పన్నులు ఉన్న ఈ సమయంలో మొదటిసారి మొత్తం కలెక్షన్‌పై 60 శాతం వరకు తగ్గింపు అందిస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎస్.వి.కుమార్

విశాలాంధ్ర-పుత్తూరు: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పిల్లారిపట్టు లో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న ఎస్.వి.కుమార్ విద్యారంగంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను పొందారు. 5వ తేదీన విజయవాడలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు. ఎస్‌వి కుమార్ ప్రిన్సిపాల్ గా ఎన్నో సేవల్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ కి అందించారు. వీరు కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన చెందినవారు. వీరు లెక్చరర్ గా ప్రభుత్వ పాలిటెక్నిక్ లో మొదటగా చేరి తర్వాత సీనియర్ లెక్చరర్ తర్వాత హెడ్ ఆఫ్ కంప్యూటర్ ఇంజినీరింగ్ సెక్షన్ మరియు ప్రిన్సిపాల్ గా వివిధ పాలిటెక్నిక్ లో పనిచేసే 2022 సంవత్సరంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ పిల్లారిపట్టు కు బదిలీ మీద వచ్చారు. విద్యారంగంలో 25 సంవత్సరాల పాటు అంకిత భావంతో పని చేసిన కుమార్ విద్యార్థుల ప్రగతి కోసం నూతన పద్ధతులు ప్రవేశపెట్టి, పాలిటెక్నిక్ స్థాయిలో విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను అందించడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమైనది.మీరు ఈ పాలిటెక్నిక్ వచ్చిన తర్వాత విద్యార్థుల ప్రవేశాలను పెంపొందించడంలో ఎంతో కృషి చేశారు. అలాగే పాలిటెక్నిక్ సొంత భవనానికి ఎంతో కృషిచేసి పిల్లారిపట్టు లో పాలిటెక్నిక్ ని ఎస్టాబ్లిష్ చేశారుఎస్ వి కుమార్ ప్రభుత్వ పాలిటెక్నిక్ లో కంప్యూటర్ బ్రాంచ్ కి మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ బ్రాంచ్ కి ఎంబీఏ గుర్తింపు రావడానికి కీలక పాత్ర పోషించారు అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఎస్ వి కుమార్ ప్రిన్సిపాల్ రాష్ట్రస్థాయిలో బెస్ట్ టీచర్ అవార్డు సాధించినందుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ లోని వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

కార్మికుల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తాం

-బీజేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మధు సూదన్ యాదవ్

విశాలాంధ్ర-గూడూరు : రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల ఆర్థిక అభివృద్ధికి, హోంగార్డ్స్, ఆశా వర్కర్స్, అంగన్వాడి కార్యకర్తల ఉద్యోగ భద్రతకు తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు నాలి

మధుసూదన్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరులోని భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి శామ్యూల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకొని నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ దేశవ్యాప్తంగా కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పరిశ్రమను కాపాడండి భవిష్యత్తును కాపాడండి అనే నినాదంతో దేశవ్యాప్తంగా బీజేఎంఎస్ పనిచేస్తుందన్నారు. అదే క్రమంలో రాష్ట్రంలోని కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతుందన్నారు.రాష్ట్రం కోసం పనిచేస్తాం అభివృద్ధికి అడ్డుపడం అనే నినాదంతో బి జె ఎం ఎస్ రాష్ట్రంలో తన ఆధ్వర్యంలో ముందుకు పోతామన్నారు. తాను రాష్ట్ర అధ్యక్షునిగా రాష్ట్రంలోని అన్ని వర్గాల కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను కార్మికులకు అందేలా తన తన వంతు బాధ్యతను నెరవేరుస్తానన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్స్, అంగనవాడి, కార్యకర్తలకు, ఆశా వర్కర్లకుఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలతో సమావేశాలను నిర్వహించి సంఘాలను బలోపేతం చేస్తున్నారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బీజేఎంఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గూడూరు లక్ష్మి వర ప్రసాద్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ?పలగాని శ్రీనివాసరావు గౌడ్,అమిత్ షా యూత్ బ్రిగేడ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు,పంజాబ్ ఇంచార్జి కొర్నా రమేష్ బాబు, ఎన్సీపీ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీడియా కన్వీనర్ చేని శివశంకర్,డా బండి యశ్వంత్ లు పాల్గొన్నారు.

కడపలో 'మీలాద్- ఉన్- నబీ' భారీ ర్యాలీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: మానవ మహోపకారి, ప్రపంచ మహా ప్రవక్త హజరత్ మహమ్మద్ ముస్తఫా సోల్లల్లాహు అలైహి వసల్లం వారి జన్మదినం పురస్కరించుకొని మీలాద్- ఉన్- నబి సందర్భంగా శుక్రవారం వైఎస్ఆర్ జిల్లా కేంద్రమైన కడప నగరంలో ముస్లిం మైనార్టీలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అల్లాహ్ ఆదేశించిన శాంతి ప్రవచనాలు, మహా ప్రవక్త నిర్దేశించిన శాంతి గురించిన నినాదాలు వారు చేశారు. ఈ ర్యాలీ స్థానిక ఇనాయ తుల్లా ఖాన్ తాలిం వద్ద నుండి బయలుదేరి అల్మాస్పేట సర్కిల్ మీదుగా చిలకల బావి, బహదూరా?న్ మసీదు ప్రాంతం, రెండో గాంధీ విగ్రహం సర్కిల్, చెన్నూరు బస్టాండ్ మీదుగా వైవి స్ట్రీట్, గోకుల్ సర్కిల్ , సెవెన్ రోడ్స్ జంక్షన్ నుండి పాత బస్టాండ్, నాగరాజు పేట మీదుగా గుంత బజార్ మసీదు వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం మతగురువులు హజరత్ మహమ్మద్ ముస్తఫా సొల్లల్లాహు అలైహి వ సల్లం వారు ప్రవచించిన శాంతి సందేశాలు, వాటి ద్వారా సర్వమానవాళికి కలిగే మహా ప్రయోజనాలు వంటి వాటిని ఉద్భోదించారు. ఈ భారీ ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, వైసిపి పార్టీ నగర అధ్యక్షుడు అంజద భాషా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత అమీర్ బాబు, ఇతర పార్టీల నేతలు, ముస్లిం మైనార్టీలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

రామకృష్ణయ్య కుటుంబానికి అండగా ఉంటాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలం అనంతరాజుపేట గ్రామపంచాయితీ పరిధిలోని మిట్టమీదపల్లి గ్రామ వాస్తవ్యులు గౌనూతల రాజ్‌కుమార్, శ్రీనివాసుల తండ్రి రామకృష్ణయ్య ఆకస్మిక మృతి సమాచారం అందిన వెంటనే ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ హుటాహుటిన మిట్టమీదపల్లికి వెళ్లి రామకృష్ణయ్య మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. రామకృష్ణయ్య మృతి చెందడం భాదాకరం ఆయన కుటుంబానికి అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు ముద్దపోలు రామసుబ్బయ్య స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో పులివెందుల మున్సిపాలిటీ

- కమిషనర్‌కు కాంగ్రెస్ ఇంచార్జ్ ధ్రువకుమార్ వినతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో దీర్ఘకాలంగా పలు సమస్యలు తీష్ట వేశాయని, కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌ను ఆయన కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో పలు సమస్యలు ఉన్నాయని ఒకపక్క డ్రైనేజీ సమస్య, వీధిలైట్ల కొరత ఎక్కువగా ఉందన్నారు. వీధులలో కుక్కల బెడద ,ఆవుల బెడద ఎక్కువగా ఉందని ఆయన అన్నారు. పులివెందులలో ఒక గోశాలను ఏర్పాటు చేసి ఆవులను గోశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణములో నీటి సమస్య కూడ ఎక్కువగా ఉందని కొన్ని వార్డులలో రెండు మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని సమస్యను కమిషనర్ రాముడు దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు కమిషనర్ స్పందిస్తూ మున్సిపాలిటీకి సంబంధించి 26 కోట్ల రూపాయలు నిధులు కోసం పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో కలెక్టర్ కు పంపించడం జరిగిందన్నారు. నిధులు వచ్చిన వెంటనే పనులన్నీ పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పులివెందుల మండల ఉపాధ్యక్షులు భోనాలా ఖాదర్ ,నాగరాజు, వినయ్, ఆదిల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య క్యాంపస్ సెలెక్షన్స్‌లో 18మంది విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం టాప్ అకాడమీ సంస్థచే ప్రాంగణ ఎంపికలు జరిగినవి. ఈ సందర్భంగా వివి ధ విభాగాల నుంచి "18" మంది విద్యా ర్థులు 3.5లక్షల వార్షిక వేతనంతో ఎంపికై నట్లు "టాప్ అకాడమీ" సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ ధీరజ్ ధ్రువీకరించారు. కళాశాల డైరెక్టర్. డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు, కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. రాయుడు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్, మనోజ్ కుమార్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల, పాలసీదారుల నమ్మకాన్ని నిలుపుకుంటాం

- ఎల్ఐసి ఎస్‌డిఎం రవికుమార్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: దేశవ్యాప్తంగా ప్రజలు, కడప డివిజన్ వ్యాప్తంగా పాలసీదారులు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలుపుకుంటామని ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్ఎండి రవికుమార్ అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ ఆవరణలో బీమా వారోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతపు ప్రజల్లో ఏదైనా సాధించాలన్న పట్టుదల, విద్యార్థిని విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉన్నాయని అన్నారు. వాటిని బయటకు తెచ్చే ప్రయత్నమే బీమా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల ఉద్దేశమని అన్నారు. ఉద్యోగులకు క్విజ్, పాసింగ్ ద బాల్, అంత్యాక్షరి నిర్వహించారు. 47 మంది ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. లిటిల్ ఫ్లవర్, శివ శివాని, ఫోకస్, గాంధీనగర్ హై స్కూల్ విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థునులకు వక్తృత్వ పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన 39 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావు ఈ సందర్భంగా బీమా వారోత్సవాల కార్యక్రమాలు జరిగిన తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ రామకృష్ణ, అధికారులు రాకేష్, యూనియన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి సత్యకుమార్ యాదవ్ రాక

విశాలాంధ్ర-వీరబల్లి: నేడు అనగా శనివారం వీరబల్లి మండలం సానిపాయి కి సంక్షేమ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వస్తున్నట్లు రెడ్డి చర్ల శివ శంకరయ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన వివరాలు. మధ్యాహ్నం 01:30 గంటలకు వీరబల్లి మండలం సానిపాయి గ్రామం కొత్తపేట నుండి బంగ్లా వరకు బైక్ ర్యాలీ కార్యక్రమం ప్రారంభమగును మధ్యాహ్నం 01:40 గంటలకు బంగ్లా నందు బొగ్గడ రామక్రిష్ణ, పైడి వెంకటయ్య,, తంగెళ్ళ అనిల్ ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సత్యన్న, జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పాల్గొంటారు. అనంతరం బొగ్గడ రామక్రిష్ణ ఇంట్లో ఏర్పాటు చేసిన ఛాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొంటారు. మండల అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరుకుంటున్నాను.

సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శప్రాయుడు: చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శప్రాయాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు నడిచి ఎంతోమందికి భవిష్యత్తును చూపిస్తూ ఆదర్శంగా నిలవాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజంపేట టిడిపి కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత మనకి అంతటి స్థాయి గౌరవం ఇవ్వవలసిన వ్యక్తి గురువని, అలాంటి గురువులందరికి ఆదర్శప్రాయుడు సర్వేపల్లి రాధాకృష్ణ గారని, అందుకే ప్రతి గురువు ఆయనను ఆదర్శంగా తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తరగతి గది సవాళ్లు అధిగమించాలి

- ఒంటిమిట్ట ఎంఈఓ డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఉపాధ్యాయులు తరగతి గది సవాళ్లు అధిగమించాలని ఒంటిమిట్ట మండల విద్యాధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. పోతుల చిన్న ఓబుల్‌రెడ్డి, కంచమ్మ, సరస్వతమ్మ మెమోరియల్ ట్రస్టు, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ సంయుక్తాధ్వర్యంలో శుక్రవారం నగరంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్‌టీసీఎస్ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయ వృత్తి పెనుసవాళ్లతో కూడుకుని ఉందన్నారు. విద్యావేత్తలు, సమర్థులైన ఉపాధ్యాయులు కూడా ఈ వృత్తి వద్దనే పరిస్థితి తలెత్తాయన్నారు. సవాళ్లను ఎదుర్కొంటూ సుస్థిర అభివృద్ధి సాధించాలని సూచించారు. సిలబస్ రూపొందించే సమయంలో కొన్ని ప్రాంతాలకు అన్యాయం జరుగుతోందని, ప్రభుత్వాలు మారినపుడల్లా సిలబస్‌లో మార్పులు వస్తున్నాయన్నారు. ఇంటిలో సమస్యలు, సరైన పౌష్టికాహారం లేని విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపలేకపోతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులకు సమయస్ఫూర్తి అవసరమన్నారు. ఉపాధ్యాయులు సక్రమంగా చదువు చెప్పకపోతే విద్యార్థులు ప్రైవేటు వైపు మొగ్గుచూపే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారు. బోధన, మూల్యాంకనాలకు అవరోధాలు ఏర్పడుతున్నాయన్నారు. తరగతి సవాళ్లను సమయస్ఫూర్తి, నిబద్ధతతో అధిగమించేందుకు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రతిన బూనాలన్నారు. పిల్లల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. పోతుల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ తాను చదువుకోలేదని, అయినా ఏటా గురుపూజోత్సవాన్ని నిర్వహిస్తూ కోల్పోయిన దాన్ని పొందుతున్నానని తెలిపారు. సెల్‌ఫోన్లు వచ్చాక విద్యార్థులు చదువుకోవడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులైనపుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉపాధ్యాయులు డాక్టర్ జి.వి.సాయిప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా తమను తాము మెరుగు పరుచుకోవాలన్నారు. విద్యార్థులు చిన్న పని చేసినా దాన్ని మెచ్చుకుంటే వారిని ప్రోత్సహించినట్లవుతుందన్నారు.

ఘనంగా సత్కారాలు

ఈ సందర్భంగా విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందిస్తున్న వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు థేరేసమ్మ, సుశీల, సుజాత, మమత, డా.జి.వి. సాయిప్రసాద్, సుందర్‌రాజు, మధుసూదన్, శ్యాంసుందర్, వెంకట సుబ్బయ్య, కేశవరెడ్డి, శ్రీనివాసులు, నరసింహమూర్తి, శివప్రసాద్, వెంకట నాయుడు, రాజేంద్రలతోపాటు పాత రిమ్స్ వైద్యులు సుమధుర, పర్యాటక ఫోటోగ్రాఫర్ గొబ్బూరి కోటేశ్వరరావు, గంగాధర్‌లను దుశ్శాలువలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు.